# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం 7 జులై 2025








# మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలి

- పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి
- బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మయం
- మాజీ శాసనసభ్యులు కెఎస్ రత్నం
- భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మహనీయులకు ఘనంగా నివాళులు



**చేవెళ్ల జులై 6(నినాదం న్యూస్):** డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి, ఏకలవ్య జయంతి,డాక్టర్ బాబు, జగ్జీవన్ రావ్ వర్ధంతిలను పురస్కరించుకొని చేవెళ్ల మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు అత్తెల్లి అనంతరెడ్డి, యువ నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం సీనియర్ నాయకులు కంచర్ల ప్రకాష్ పాల్గొని, వారి విగ్రహాలకు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు.అనంతరం పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ

**-ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ....**

భారతీయ జనసంఘ్ పార్టీ స్థాపించిన శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆధునిక హిందుత్వ, హిందూ జాతీయవాదాన్ని ప్రగాఢంగా విశ్వసించే వారిని అన్నారు.హిందూ మహాసభ, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సభ్యుడైన శ్యాం ప్రసాద్ ముఖర్జీ, జనసంఘ్‌ను స్థాపించి దేశంలో తొలి హిందూవాద రాజకీయ పార్టీని స్థాపించిన నేతగా స్థానం పొందిన మహానేత అన్నారు.

**-మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం మాట్లాడుతూ....**

బాబు జగ్జీవన్ రామ్ సేవలు మరువలేవని, స్వాతంత్ర సమరయోధునిగా సంఘసంస్కర్తగా భారతదేశ మాజీ ఉప ప్రధానిగా దళితుల హక్కుల కోసం అహర్నిశలు పోరాడిన మహానీయుడు,అన్నారు. జవహర్లాల్ నెహ్రూ,మంత్రివర్గంలో తొలి న్యాయశాఖ మంత్రిగా పనిచేసే, అనేక శాఖలకు సేవలు అందించారని, వ్యవసాయ శాఖలో హరిత విప్లవంలో కీలక పాత్ర పోషించారని సూచించారు.

**-సీనియర్ నాయకులు కంచర్ల ప్రకాష్ మాట్లాడుతూ....**

ప్రతి ఒక్కరూ మహనీయులను స్మరించుకోవాలని వారి ఆశయ సాధన కోసం కృషి చేస్తూ,వారి అడుగుజాడల్లో నడవాలని, సూచించారు. ప్రధాని మోడీ నాయకత్వంలో దేశంలో రాష్ట్రంలో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని అన్నారు..ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి కుంచం శ్రీనివాస్ శర్వలింగం వెంకట్ రెడ్డి కృష్ణ గౌడ్ఇం ద్రసేనారెడ్డి, విట్ట లయ్య, వెంకట్ రామ్ రెడ్డి ,అశోక్,పత్తి సత్యనారాయణ ,గుడిపల్లి మధుసూదన్ రెడ్డి,పీసరి శ్రీకాంత్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,గోవర్ధన్,పాల్గుట్ట బాలయ్య, బర్ల కృష్ణ, చందిప్ప శ్రీనివాస్ వడ్డే గణేష్,కేసారం మహేందర్,కరుణాకర్ నాగరాజు, కృష్ణమోహన్ పాగ వెంకటేష్ మహేశ్వర్ రెడ్డి, శివ,ప్రకాష్, అతెల్లి ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస్, కారికే శ్రీనివాస్ రవి. , బర్ల కృష్ణ, చందిప్ప శ్రీనివాస్ ఉమాశంకర్ రెడ్డ్, కర్ణాకర్ గౌడ్,ధనుష్ రెడ్డి సందీప్ గౌడ్ , చాకలి శ్రీనివాస్ దామోదర్ ,విష్ణువర్ధన్ రెడ్డి ,మనీష్, శివ, వంశీ, రమేష్, మహేష్ రెడ్డి, మహేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# పండుగలకు నాంది తొలి ఏకాదశి




**హుజూర్ నగర్ జులై 6 ( నినాదం న్యూస్) :** తొలి ఏకాదశి అనగా శ్రీమహావిష్ణువు యోగా నిద్రలోకి వెళ్లడం ఆ రోజున తొలి ఏకాదశి అంటారు అప్పటినుండి చాతుర మాస దీక్షలు ప్రారంభమవుతాయి మరలా స్వామివారు కార్తీక శుగ్న ఏకాదశి రోజున యోగానిద్ర నుండి మేల్కొంటారు ఆరోజు నుండి ఉత్తరాయం వెళ్లిపోయి దక్షిణాయ మొదలవుతుంది అందుకే ఈ పండుగ తొలి పండుగ ఇక్కడ నుండి శ్రావణమాసం వరలక్ష్మీ వ్రతం వినాయక చమితి దసరా పండుగలు మొదలవుతాయి అందుకే తొలి ఏకాదశి నుండి పండుగలు మొదలవుతాయి ఈ పండుగ సందర్భంగా స్వయంభు శ్రీ పడగ రాయి గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయమునందు అన్నదానం నిర్వహించారు దాత ఓ అజ్ఞాత భక్తుడు ఆలయ అభివృద్ధికి గాదశివారెడ్డి .వెల్లటూరు వాస్తవ్యులు 50వేల రూపాయలు విరాళం అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వామివారి ఆలయానికి విరాళ అందజేయటం తొలి ఏకాదశి రోజు న తొలి వ్యక్తిగా 50 వేల రూపాయలు విరాళంగా ఇవ్వడం అది నా అదృష్టంగా భావిస్తున్నానని ఆయన తెలియజేశారు ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ తొలి ఏకాదశి నుండి పండుగలు మొదలవుతాయి కాబట్టి భక్తులు అమ్మవార్లను స్వామివారిని దర్శించుకోవాలని అమ్మవారు స్వామివారిని ఒకే దగ్గర ఉన్న మహా పుణ్యక్షేత్రం స్వయంభు శ్రీ పడగరాయి శ్రీ లక్ష్మీనరసింహస్వామి గుడి మీయొక్క మ్రొక్కు బడులు కోరికలు తీర్చుకొని ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ సాయ సహకారం అందించాలనివారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శాగం రెడ్డి కృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి పొనుగుపాటి వెంకటేశ్వరరావు కోశాధికారి గుర్రం చిన్న వెంకటరెడ్డి ఉపాధ్యక్షులు తోడేటి సర్వయ్య వీరవల్లి కోటేశ్వరరావు గురునాథం తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీలో చేరిన పోచంపల్లి రమేష్ నాగరాజు, మిత్రబృందం

- చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన కొలను హనుమంత రెడ్డి

**కుత్బుల్లాపూర్ జులై 6 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 23వ డివిజన్ లోని ప్రగతి నగర్ అధ్యక్షులు పోచంపల్లి రమేష్, నాగరాజు ల మిత్రబృందం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. చేరిన వారందరికీ కొలను హనుమంత రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శివ ప్రసాద్, సోహెల్, వంశీ, మధు, భార్గవ్, ఎస్ తేజ, శ్రీనివాస్, టి పరమేష్, శోభన్, అఖిల్, మహేష్, రాజు, గురువాహీ, పీ నవీన్, రాజేష్, సాయి, రాజేష్, రమేష్ బాబు, సత్యనారాయణ, గాంధీ, మాధవి, సంపత్ రెడ్డి, శ్రీనివాసరాజు, టి గాంధీ, నాని, నాయుడు, నాగేష్, సన్నీ యాదవ్, రాము, నిఖిల్, రాము పాల్గొన్నారు.

**పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన కొలను హనుమంత రెడ్డి.**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లిలోని16 వ వార్డు రాజీవ్ గాంధీ నగర్ లో సీసీ రోడ్, డ్రైనేజీ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. బస్తి వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి మున్సిపల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్, డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు. ఆదివారం నూతనంగా మంజూరైన అభివృద్ధి పనులకు కొలను హనుమంత రెడ్డి ముఖ్య అతిథి హాజరై పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కోలన్ కృష్ణా రెడ్డి, మాజీ కార్పొరేటర్ ఆగం పండు ముదిరాజ్, నిజాంపేట్



మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కోలన్ జీవన్ రెడ్డి, కోలన్ బాల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు నాని కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఘనంగా పీర్ల పండుగ



**చింతపల్లి, జూలై 6 (నినాదం న్యూస్) :** మండలంలోని వివిధ గ్రామాల్లో పీర్ల పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో చాంద్ సాహెబ్ పీరు కోసం కొలుకులపల్లి కొండల్ ఎంతో భక్తి శ్రద్ధలతో విద్యుత్ దీపాల కాంతిలో మేళ తాళాల మధ్య ఒంటె పై ఊరేగింపుగా వచ్చి పవిత్ర గ్రంధాన్ని సమర్పించారు. అనంతరం గ్రామంలో ఉన్న పేర్లను ఎత్తి చావడి దగ్గర వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎస్సై ఎం రామ్మూర్తి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# జీవో 282ను వెంటనే రద్దు చేయాలి

- డీవైఎఫ్ఐ హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి కృష్ణ నాయక్



**మహేశ్వరం, జులై 6 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగులు రోజుకు 10 గంటలు పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జిఓ 282ను ఉపసంహరించుకోవాలని డివైఎఫ్ఐ హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి కృష్ణ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డివైఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంతోష్ నగర్ చౌరస్తా వద్ద జీవో కాఫీని దగ్ధం చేసిన కార్య క్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. 10 గంటల పని దినాన్ని రాష్ట్ర ప్రభుత్వం జీవో తీసు కురావడం సిగ్గుచేటని ఇప్పటికే 8 గంటల 12 దినాన్ని ప్రపంచమంతా అమలు చేస్తుంటే భారతదేశంలో తెలంగాణ రాష్ట్రంలో 10 గంటల జియోని తీసుకురావడం పనికిమాలిన పని అని రాష్ట్ర ప్రభుత్వానికి ఏం పని చేయాలో తెలియక పని భారం మోపడానికి తప్ప ప్రజా జీవితాల్లో అభివృద్ధి పనులు చేసే దాంట్లో దృష్టి సాదించాలని అన్నారు. వెంటనే 282 జీవోని రద్దుచేసి 8 గంటలు పని దినం అమలు చేయాలని సంద ర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిఓఎఫ్ఐ నాయకులు శ్రీను ,ముజీబ్ ,మరియు సిఐటియు నాయకులు ఏం మీనా కోటయ్య నాగేశ్వరరావు మరియు ఎస్ఎఫ్ఐ కన్వీనర్ చరణ్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీశైలం ఉత్తర ద్వారంగా వెలిసిన శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం

**మహేశ్వరం, జులై 6 (నినాదం న్యూస్) :** తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన గౌరవ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ దంపతులు ఉమామహేశ్వర దేవస్థానం ను దర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సిబిఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ అనురాధ గారు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు... శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం చైర్మన్ మాధవరెడ్డి గారి ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ దంపతులకు చైర్మన్, ఈవో మరియు పాలక మండలి సభ్యులు ఘన స్వాగతం పలికారు అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇచ్చిన అనంతరం ఎమ్మెల్యే దంపతులకు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించిన అర్చకులు ఈ కార్యక్రమంలో ఈ ఓ శ్రీనివాసరావు స్థానిక



నాయకులు పాలకమండలి సభ్యులు అర్చకులు భక్తులు పాల్గొన్నారు

# సామాన్యుడిలా ఆర్టీసీ బస్సులో ఆడబిడ్డలతో ఆత్మీయ పలకరింపు

- పథకాలపై ఆరా... సమస్యలుంటే నేరుగా సంప్రదించండి
- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**దమ్మపేట, జులై 6(నినాదం న్యూస్):** నియోజకవర్గ ప్రజలకు చేరువయ్యే దిశగా అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఆదివారం వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. ఆర్టీసీలో బస్సులో ఆత్మీయ పలకరింపులు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ముష్టిబండ గ్రామం నుంచి అశ్వారావుపేట వరకు ఓ సామాన్య వ్యక్తిలా ప్రజలతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా బస్సులో ఉన్న మహిళా ప్రయాణికులతో ఆత్మీయంగా మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు ఎలా అందుతున్నాయో అని అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఎదురవుతున్నాయా అని ఆరా తీశారు. బస్సులోని ప్రయాణికులకు స్వేచ్ఛగా భయపడ కుండా తమ సమస్యలు తెలిపేందుకు ప్రోత్సహం కల్పించారు. ప్రభుత్వం అందించే ఉచిత బస్సు, రైతు భరోసా, ఇందిరమ్మ



ఇండ్లు, విద్య, ఆరోగ్య పథకాలపై వివరాలు సేకరించారు. సమస్యలు ఏమైనా ఉంటే నేరుగా తనని సంప్రదించవచ్చని తెలిపారు. ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకోని వారికి న్యాయం చేయడం ప్రజా ప్రతినిధిగా నా బాధ్యత అని అయన అన్నారు. సామాన్యుడిలా బస్సులో ప్రయాణిస్తున్న ఎమ్మెల్యే ని చూసి ప్రజలు ఆశ్చర్యానికి గురైయ్యారు.

## ఘనంగా మాజీ ఎంపీ మాజీ మంత్రి

# ధారావత్ రవీందర్ నాయక్‌కు సన్మానం



**మహేశ్వరం, జూలై 6 (నినాదం న్యూస్) :** సమాజ సేవలో రాబోయే తరాలకు గుర్తింపు ఉండాలంటే యువత ముందుండాలని ఆల్ ఇండియా బంజారా సేవ సమితి చైర్మన్ డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్ అన్నారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ... గిరిజన రిజర్వేషన్ అములై ఆదివారం 50 సంవత్సరాలు పూర్తి సందర్భముగా తెలంగాణ రాష్ట్రం గిరిజన గుర్తింపు తెచ్చిన ప్రపంచ దేశాల్లోనే ఏకైక ఆపత బంధువుడు ధైర్యసహాసాడు నేనున్నానని భరోసా కల్పించిన వ్యక్తిత్వాన్ని వికసించేలా గిరిజన నిరుపేదాన్ని ఏకతాటిపై తెచ్చిన హైదరాబాద్ జిల్లా లలోని గిరిజన అవస్థలు పడుతున్న ఆనాటి పరిస్థితులలో నాయక్ భరోసా కల్పించి పునర్వాసం కల్పిస్తూ అప్పటి ఇందిరాగాంధీ హయాంలో రిజర్వేషన్ను కల్పించాలని తన వృత్తి తన కుటుంబాలతో పక్కనబెట్టి నిరుపేదల కోసం గూడు కట్టి హైదరాబాద్ జిల్లా ఫలక్ నుమ డివిజన్ పరిధిలోని రవీందర్ నాయక్ నగర్ కాలనీ ప్రారంభించి తెలంగాణ రాష్ట్రంలోని పేరు ప్రఖ్యాతిగాంచిన మహనీయుడు కు భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్, తెలంగాణ రాష్ట్ర నాయకులు పెద్దలు అభిమానులు కార్యకర్తలు తో కలిసి ఆయనకు తెలంగాణ రాష్ట్ర గిరిజన గాంధీ మాజీ ఎంపీ మాజీ మంత్రి ధారావత్ రవీందర్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం నాయక్ మాట్లాడారు.. గిరిజనులకు రిజర్వేషన్ ఈ 50 సంవత్సరాలు పూర్తి చంద్రబాబు ఆయన శ్రీమతి ఇందిరా గాంధీ కి తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గిరిజనులను ఏకతాటిపి తేవడమే తన లక్ష్యంగా రూపకల్పం కల్పించారు ఎక్కడో పుట్టి ఎక్కడో కూడు గూడు గుడ్డ ఇందిరా గాంధీ ప్రభుత్వం హయాంలోని రవీందర్ నాయక్ నగర్ కాలనీ షెల్టర్ కల్పించడం వలన ఈరోజు నిరుపేదలు ఎంతో సంతోషంగా ఉన్నారని సంతోషం వ్యక్తం చేశారు. గిరిజన సోదరులకు అండగా ఉండి ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ అండగా ఉంటానని భరోసా కల్పించారు. అనేక చోట్ల నిరుపేదలు నిరుద్యోగులు వెనుకబడితుడం, అభివృద్ధిలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా ఫలక్ నుమ డివిజన్ సెంట్రల్ పీస్ కమిటీ ఇన్ చార్జి వి. జవహర్ లాల్ నాయక్. గిరిజన సోదరులు అభిమానులు పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో మేక మృతి



**మల్లాపూర్, జూలై 06 (నినాదం న్యూస్) :** విద్యుత్ షాక్ తో మేక మృతి చెందిన ఘటన కోరుట్ల మండలం ధర్మారం గ్రామంలో చోటుచేసుకుంది బాధితులు పోతర్ల మహేష్ తండ్రి ఆదిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కోరుట్ల మండలం ధర్మారం గ్రామ శివారులో మేతమేస్తూ అకస్మాత్తుగా ట్రాన్స్ఫార్మర్ కి తగిలి అక్కడిక్కడే మేక మృతి చెందింది. విద్యుత్ అధికారులకు తెలపడంతో హుటాహుటిగా వచ్చి విద్యుత్ నిలిపివేసినట్లు తెలిపారు. ఇట్టి మేక 13000/- రూపాయల వరకు ఉంటుందని విద్యుత్ అధికారులు ఆదుకోవాలని బాధితులు కోరారు.

# జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలి

- సీఐటీయూ, ఏఐటీయూసీ బైక్ ర్యాలీ

**కుత్బుల్లాపూర్ జులై 6 (నినాదం న్యూస్) :** టియుసిఐ వామపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తూ ఈనెల 9వ తారీకున జరుగు దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని వామ పక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో షాపూర్ నగర్ రైతు బజార్ నుండి జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతం మీదుగా ఉషోదయ టవర్స్ వరకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులను కార్పొరేట్ సంస్థలకు బానిసలుగా చేసే నాలుగు కోడ్ల ను వెంటనే ఉపసంహరించుకోవాలని జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జరుగుతుందని తెలిపారు. ఈ సమ్మెకు జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న కార్మిక వర్గం మొత్తం మద్దతుగా నిలిచి కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని విమర్శిస్తూనే బిజెపి తీసుకు వచ్చిన చట్టాలను అమలు చేయడానికి సన్నద్ధమై శనివారం 10గంటలు పని చేయించుకునే జీవో ని విడుదల చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. యజమానులు తప్పనిసరి అనుకుంటే 12 గంటలు కూడా పని చేయించుకోవచ్చని జీవోలో పేర్కొనడం జరిగిందని జీవోలో పని గంటల ప్రస్తావన మాత్రమే ఉన్నదని.10 నుండి 12 గంటలకు ఎంత వేతనం ఇవ్వాలో కూడా ప్రభుత్వం నిర్ణయిస్తే కార్మికుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఉన్న చిత్తశుద్ధి అర్థమయ్యేదని అన్నారు. ఒకపక్క కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని



కార్మిక వర్గం పోరాడుతుంటే ప్రభుత్వాలు మాత్రం ఉన్న చట్టాలు పూర్తిగా నిర్వీర్యం చేసి కార్మికులకు మాట్లాడే హక్కును కూడా కాలరాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల తొమ్మిదో తారీఖు జరుగు సార్వత్రిక సమ్మెలో పారిశ్రామిక ప్రాంత కార్మికులు, రవాణా రంగ కార్మికులు, అసంఘటితరంగా కార్మికులు, ఔట్సోర్సింగ్ కార్మికులు, రాష్ట్రవ్యాప్త రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని హక్కులు కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎర్ర అశోక్ కుత్బుల్లాపూర్ అధ్యక్ష కార్యదర్శులు కీరుకాని లక్ష్మణ్ ఈ దేవదానం ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ కుత్బుల్లాపూర్ మండల నాయకులు స్వామి. నరసింహారెడ్డి. సుంకి రెడ్డి మహేందర్ టి యు సి ఐ రాష్ట్ర నాయకులు ప్రవీణ్ కుత్బుల్లాపూర్ నాయకులు ఈశ్వర్ . సెంట్రింగ్ కార్మిక సంఘం నాయకులు మధు, డివైఎఫ్ఐ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి భాషా, మహేందర్ జార్జ్, కే శీను కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# సుంకిరెడ్డి ఉచిత కంటి వైద్య శిబిరం




**మహేశ్వరం, జులై 6 (నినాదం న్యూస్) :** ఉచిత కంటి శిభిరం సేవలతో పేద ప్రజల కంట్లో వెలుగులు నింపుతున్న గొప్ప మనసున్న లీడర్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రముఖ గైనకాలజిస్ట్ డా.రమ్య అన్నారు. ఆదివారం రెండవ రోజు కల్వకుర్తి పట్టణం కేంద్రంలోని సి కె ఆర్ ఫంక్షన్ హాల్ కొనసాగుతున్న సుంకిరెడ్డి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సందర్శించిన ప్రముఖ గైనకాలజిస్ట్ , మానవతా ఫౌండేషన్ ఫౌండర్ డా.రమ్య మాట్లాడుతూ.. నిరుపేదలకు ఉచిత కంటి శస్త్ర చికిత్సలతో వారి కంట్లో వెలుగులు నింపుతున్న గొప్ప మనసున్న లీడర్ సుంకిరెడ్డి గారు అని,కంటి సర్జరీలతో పాటు ఉచిత అద్దాల పంపిణి కూడా చేస్తూ ప్రతి ఒక్కరి కంటి సమస్యకు పరిష్కారం చూపేప్రయత్నం చేస్తున్నారని వారికి తన ప్రత్యేక అభినందనలు తెలుపుతూ, వైద్య శిబిరానికి విచ్చేసిన ప్రజలతో మాట్లాడుతూ వారికి కంటి చికిత్సలకు సంబంధించిన వివరాలను తెలుసుకొని వారికి,ఉచిత కంటి శస్త్ర చికిత్సలు వాటి అవశ్యకతను వివరించి,ఈ సదవకాశాన్ని అందరికీ తెలియజేయాలని,కల్వకుర్తి పరిసర ప్రాంత ప్రజలందరు కూడా ఈ ఉచిత కంటి వైద్య శిభిరం సేవలు వినియోగించుకోవాలని తెలియజేయడం జరిగింది.రెండవ రోజు ఉచిత కంటి వైద్య శిబిరానికి 600మంది వరకు హాజరవ్వగా, 440 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, 28 మంది పేషెంట్లను కంటి శుక్లాల సర్జరీకి సెలెక్ట్ చేయగా, 263 మందికి ఉచిత కంటి అద్దాల పంపిణి చేయడం జరిగింది. కార్యక్రమంలో మానవతా ఫౌండేషన్ సభ్యులు సందీప్,ప్రవీణ్ లతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు,నరేందర్ గౌడ్,జైపాల్ రెడ్డి,యూసఫ్,రఘు,గణేష్,రమేష్ నాయక్,శ్రీపతి,శేఖర్,రాఘవేందర్,శ్రీను,నాగిళ్ల శివ,మహేష్, భాస్కర్,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.